# సింగిల్ పేజీ కథలు

## చెప్పుకోలేని బాధ

**'సారీ..నాకిష్టంలేదు' సినిమా ఆరోజే రిలీజ్ అవుతోంది. థియేటర్ ముందు కాలే జీలకు ఎగనామం పెట్టి వచ్చిన కుర్రకారే కనిపిస్తోంది. హీరో హీరోయిన్ కొత్తవా ళ్లైనా బడాస్టార్లకు వచ్చే జనం వచ్చారు. అలా రావడానికి కారణం లేకపోలేదు. ప్రతి పోస్టర్లల్లో హీరోయినే వుంది. ఆమె ఇచ్చిన ప్రతి భంగిమ ఎంతో ప్రొవోకే టింగా వుంది.**

సినిమా మొదలవ్వటానికి ఇంకా గంట టైం వుంది. ప్రేక్షక దేవుళ్ళను దర్శనానికి లోనికి పంపకుండా బయటే నిలబెట్టారు.

ఇంతలో ఆ థియేటర్ దగ్గరకు ఆనంద్ వచ్చి ఓ చోట నిలబడ్డాడు- అక్కడ వున్నవాళ్లంతా తన వయసువాళ్ళే. వాళ్లల్లో కొంతమంది కుర్రాళ్ళు హీరోయిన్ గురించి చర్చించుకుంటున్నారు.

"ఈ హీరోయిన్ బాంబేదేనా?"

"కాదురా-తెలుగమ్మాయేనట"

"మరి పేరేంటి రతికా అని వుంది"

"అందరిలాగే ఈ అమ్మాయి కూడా పేరు మార్చుకుందేమో"

వాళ్ల డిస్కషన్ ఇంతటితో ఆగలేదు.

ఆమె అంగాంగాల గురించి, ఎఫైర్ల గురించి పచ్చిగా మాట్లాడేసుకుంటు న్నారు.

ఆనంద్‌కు అక్కడ వుండబుద్ధి కాలేదు. వెళ్ళిపోదామను కుంటుండగా, థియేటర్ గేటు తెరిచారు. ఆలస్యమైతే ఏ సీన్ మిస్ అయిపోతామేమోనన్నట్లు బిల బిలమంటూ లోనికి వెళ్తున్నారు.

రెండు నిముషాల్లో థియేటర్ బయట ఖాళీ అయిపో యింది. ఆనంద్ టిక్కెట్ చేతిలో పట్టుకుని లోపలికెళ్దామా లేదా టిక్కెట్ చించేసి వెళ్ళిపోదామా అని ఆలోచిస్తూ అక్కడే నిలబడ్డాడు. ఇంతలో సినిమా స్టార్ట్ అవుతోంది అన్నట్లు బెల్ మోగింది.

ఏదో నిర్ణయానికి వచ్చిన వాడిలా థియేటర్లోకి వెళ్ళి తన సీట్లో కూర్చున్నాడు.

టైటిల్స్ అయిపోగానే, మొదటిసీన్‌లోనే హీరోయిన్ రతిక స్నానం చేస్తున్న దృశ్యం. అందరూ ఆబగా చూస్తు న్నారు ఒక్క ఆనంద్ తప్ప!

కాసేపు అయ్యాక ఇంకో సీన్లో రతికను హీరో తమకంగా కౌగలించుకుంటున్నాడు. ఇంతలో సెన్సార్ వాళ్ల పుణ్యమాని ఆ సీన్ అంతటితో కట్ అయిపోయింది. తమకేదో అన్యాయం జరిగినట్లు థియేటర్లో ప్రేక్షకులు కేకలు ఈలలు వేశారు.

మళ్ళీ కాసేపు అయ్యాక ఇంకో రసవత్తరమైన సీన్ వచ్చింది. ఆ సీన్లో రతిక బట్టలుతుకుతుంటే పక్కింటాయన చాటుగా చూస్తుంటాడు- ఆయనలాగే ప్రేక్షకులు కూడా కన్నార్పకుండా చూస్తున్నారు. మళ్ళీ ఇంకో సినిమా తనకు



ఉంటుందో వుండదో అన్నట్లు ఈ సిన్మాలోనే తన అందాలన్నీ ప్రదర్శించింది రతిక. ఆనంద్ థియేటర్లో కూర్చోలేక లేచి బయటకు వచ్చేశాడు. తను అలా బయటకు వచ్చేస్తుంటే ఎవడో ఆనంద్ మగతనం మీద కామెంట్ చేశాడు.

అదేం పట్టించుకోకుండా వచ్చి ఓ టీ హోటల్లో కూర్చొని బాధతో వచ్చిన ఏడుపును కంట్రోల్ చేసుకున్నాడు. ఆనంద్ బాధ అక్కడున్న వాళ్ల ఎవరికీ అర్థం కాదు. ఎందుకంటే హీరో యిన్ రతిక ఆనంద్ స్వంత చెల్లెలు కాబట్టి.

**-చిర్రవు ప్రశాంతి (హైదరాబాద్)**

★★★

## పలకరింపు

నాకు అది ఓ అలవాటుగా మారింది.

సాయంత్రం ఆఫీసు నుంచి నేరుగా ఆ బస్టాప్‌కి వస్తాను. అదే సమయంలో ఆమె కూడా అక్కడికి చేరు కుంటుంది.

ఒకరోజు యధాలాపంగా ఆమెను చూశాను.

ఎందుకో తెలీదు. ఆమె... ఆమె ప్రవర్తన నన్ను ఆక ర్షించింది.

ఒంటరిగా ఆమె బస్టాపునకు వస్తుంది. ఆమెను చూడగానే డ్రైవరు, కండక్టరు కూడా పలకరింపుగా నవ్వు తారు. సాదరంగా ఆమెను లోపలికి ఆహ్వానిస్తారు.

మొదటి వరుసలో కిటికీ పక్కన ఆమె కూర్చుం టుంది. ప్రతి రోజూ అదే స్థలంలో ఆమెకు సీటు ఎలా దొరుకుతుందో నాకు అర్థమయ్యేది కాదు.

బహుశా కండక్టరే ఆమెకు సీటు రిజర్వు చేస్తాడేమో!

ఇదేమంత పెద్ద విశేషం కాకపోయినా...

ఆ తర్వాత ఆమె..ఫోన్ బుక్ తీస్తుంది. అందులో నెంబర్లు చూసుకుంటూ వరు సగా ఫోన్ చేస్తుంది. దాదాపు అర్థగంట పైగా ఇది సాగుతుంది.

చేతిలో మొబైల్ ఉండగా..ఫోన్ బుక్ చూడటం దేనికో?

చుట్టుపక్కల వారిని పట్టించుకో కుండా-

ఆమె నవ్వులు..ఫోన్ మాట్లాడుతూ మధ్యలో కేరింతలు కొట్టటం...ఎందుకో తెలీదు..నాలో అనుమానం రేపాయి.

ఒకసారయితే ఫరవాలేదు. ప్రతి రోజూ ఇదే తంతు.

భుజాన బ్యాగు తగిలించుకుని, బస్టా పులోకి రావటం, ఇలా నవ్వులు విన రటం.

బహుశా మగరాయుళ్లను ఉచ్చులోకి లాగుతోం దేమో!

మంచి వయస్సులో ఉన్న అమ్మాయి పలకరింపు లతో కవ్విస్తే..సిటీలో ఇలాంటి 'మాయలేడీ'లు ఎక్కువ య్యారు. మగవాళ్లు ఏమవుతారో!

సాటి మగవాళ్లపట్ల నాలో తెలియని సానుభూతి.

"ఏమిటి ఆలోచిస్తున్నావ్!" అడిగాడు అతను.

నేను సమాధానం చెప్పేలోపే మళ్లీ అడిగాడు.

"ఆమె గురించా?" కాదనలేకపోయాను.

ప్రతిరోజూ ఆమెను నేను గమనించటం...అతను గుర్తించాడు. కొలీగ్ కావటంతో అప్పుడప్పుడూ ఆట పట్టి స్తుంటాడు. "కొంప తీసి ప్రేమలో పడ్డావా?"

ఈసారి మాట్లాడక తప్పింది కాదు.

"అదేం లేదు. రోజూ చూస్తున్న వ్యక్తి కదా? ఈరోజు